వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 117 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-


## కాంగ్రెస్ గ్యారంటీ
# గోల్డెన్ గ్యారెంటీ

**మీ ప్రకటన వేదనకు, ఆశ్చర్యానికి గురి చేసింది**



- రుణమాఫీ పై వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాం
- ఇవిగో వాస్తవాలు
- తెలంగాణ రైతుకు మద్దతివ్వండి
ప్రధాని మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ

హైదరాబాద్

రైతు రుణమాఫీపై తమ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందనీ, ఆ విషయం మీరొచ్చి అడిగితే ఏ రైతు అయినా చెప్తారంటూ ప్రధాని మోడీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. మోడీ మహారాష్ట్ర ఎన్నికల ముందస్తు ప్రచారంలో భాగంగా "దేశవ్యాప్తంగా ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీలు ఇస్తుంది. గెలిచాక మాత్రం వాటిని విస్మరిస్తుంద"టూ ఆరోపించారు. అందుకు ఉదాహరణే -మిగతా 2 లో



## అమెరికాను చూసి ప్రపంచం నవ్వుతోంది

– ట్రంప్


బ్రట్లర్

ప్రపంచ వేదికపై అమెరికా గౌరవం కోల్పోయి నవ్వుల పాలయిందని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వింగ్ స్టేట్ పెన్సిల్వేనియాలో జరిగిన ప్రచార కార్యక్రమంలో అన్నాడు. ట్రంప్ బట్లర్ నగరంలో తన ఎన్నికల ప్రచారానికి మద్దతుగా ర్యాలీని నిర్వహించాడు. జూలైలో హత్యాయత్నం నుంచి బయటపడిన ప్రదేశానికి తిరిగి వచ్చాడు. రిపబ్లికన్ పార్టీ నామినీ అయిన డోనాల్డ్ ట్రంప్ -మిగతా 2 లో



## మూసీ సుందరీకరణ రెండేండ్ల తర్వాతే!

- కూల్చివేతల వరకు ఆగాల్సిందే
- భూముల స్వాధీనమే సవాలు
- భూమి లెక్క తోనే మాస్టర్‌ప్లాన్
- స్పష్టం చేసిన ఎంఆర్‌డీసీఎల్



హైదరాబాద్

మూసీ సుందరీకరణ కోసం అక్రమనిర్మాణాల పేరిట పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం నిరాశ్రయులుగా మారుస్తుంటే.. ఆ భూములను స్వాధీనం చేసుకునే వరకు పనులు మొదలుపెట్టకూడదనే యోచనలో అధికారులు ఉన్నారు. భూముల స్వాధీనం చేసుకున్న తర్వాతే పనులు -మిగతా 2 లో

## దమ్ముంటే అభివృద్ధికి
# నిధులిప్పించండి



**మూసీ ప్రక్షాళనపై అర్థరహిత విమర్శలు తగవు**

- ఈటలా.. మోడీ దగ్గరకెళ్లి అడుగుదాం పదా
- బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు సలహాలివ్వండి
- హరీశ్‌రావు, కేటీఆర్ వారంపాటు మూసీ పక్కన ఇండ్లల్లో ఉండండి కష్టాలేంటో తెలుస్తాయి
- బాధితుల కోసం ప్రత్యేక కాలనీలు..అక్కడే విద్యాసంస్థలు
- ఉద్యోగ నియామక పత్రాల అందజేతలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అర్థరహిత విమర్శలు చేయడం తగదనీ, దమ్ముంటే కేంద్రం నుంచి అభివృద్ధికి నిధులిప్పించాలని బీజేపీ ఎంపీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ -మిగతా 2 లో



## మసీదుపై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

**ఈ దాడిలో 26 మంది మృతి**
**మసీదు లక్ష్యంగా ఇజ్రాయిల్ బలగాలు దాడులు**

గాజా స్ట్రిప్

ఏడాదికాలంగా యుద్ధోన్మాదంతో అమానవీయ దాడులను కొనసాగిస్తున్న ఇజ్రాయిల్ ఆదివారం మరోమారు దాష్టీకానికి పాల్పడింది. సెంట్రల్ గాజాలో ఓ మసీదుపై ఆదివారం తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 26 మంది మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న మసీదును లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ బలగాలు ఈ దాడులకు పాల్పడటం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. డెయిర్ అల్ -బలాహ్ పట్టణంలోని అల్-అక్సా అమరవీరుల ఆస్పత్రికి సమీపంలో ఉన్న ఈ మసీదు ఇటీవల శరణార్థి శిబిరంగా మారిందని, -మిగతా 2 లో

-మిగతా



## దేశానికి ఆదర్శంగా కొత్త రెవిన్యూ చట్టం

- యాచారం, తిరుమలగిరి ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- త్వరలో యంత్రాంగం పునరుద్ధరణ
- డిప్యూటీ కల్లెక్టర్ల ముఖాముఖిలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్

దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా 'తెలంగాణ రెవెన్యూ చట్టం-2024'ను తీసుకురాబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కల్లెక్టర్లతో ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోనే విధంగా రెవెన్యూ -మిగతా 2 లో

## పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి నాంది



హైదరాబాద్

సికింద్రాబాద్–గోవా బైవీక్లీ రైలుతో పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి మరింత దోహదపడుతుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం -మిగతా 2 లో


## రైతన్నల బలిదానాలకు
# రేవంత్‌రెడ్డి కారణం



- రైతన్నల్లారా ధైర్యం కోల్పోవద్దు
- రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమే.
- ట్విట్టర్ వేదికగా రైతులను ఓదార్చిన కేటీఆర్

–హైదరాబాద్

పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నారనీ, కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారనీ, ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి సర్కారే కారణమంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం ట్వీట్ -మిగతా 2 లో



## మీ రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

- 22 రాష్ట్రాలలో ప్రజలకు ఉచిత విద్యుత్ అందించాలి
- కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ

ఢిల్లీ శాసనసభ ఎన్నికలు జరిగే లోగా బీజేపీ అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలలో ప్రజలకు ఉచిత విద్యుత్ అందించాలని అమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి -మిగతా 2 లో

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# దమ్ముంటే అభివృద్ధికి నిధులిప్పించండి

(మొదటి తరువాయి)

విసిరారు. ఈటలా..మోడీ దగ్గరకెళ్లి నిధులు అడుగుదాం పదా అని అడిగారు. సబర్మతి నది ప్రక్షాళనకు లేని ఆటంకం మూసీ ప్రక్షాళనకు ఎందుకని ప్రశ్నించారు. హరీశ్‌రావు, కేటీఆర్‌లను వారం పాటు మూసీ పక్కన ఇండ్లలో ఉంచితే అక్కడి ప్రజలు పడే కష్టాలేంటో తెలుస్తాయన్నారు. మల్లన్న సాగర్‌లో 60 వేల ఎకరాలను సేకరించి బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వనివాళ్లు కూడా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్షన్నర కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారనీ, మూసీ ప్రక్షాళన కోసం పదివేల కోట్ల రూపాయలు ఖర్చుపెడితే తప్పేంటని నిలదీశారు. బాధిత కుటుంబాలకు ఆదుకునేందుకు సలహాలివ్వాలని ప్రతిపక్షాలను కోరారు. మూసీ రివర్ ప్రక్షాళన బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక కాలనీలు కట్టిస్తుందని భరోసానిచ్చారు. అక్కడే వారికి ఇంటర్, ఐటీఐ, అవసరమైతే ఇంజినీరింగ్ కాలేజీని కూడా కట్టిస్తామని హామీనిచ్చారు. నూతనంగా నియామక పత్రాలు అందుకున్న వారికి ఇది ఉద్యోగం మాత్రమే కాదనీ భావోద్వేగం అని చెప్పారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, లైబ్రేరియన్లు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ ఉద్యోగాలకు ఎంపికైన 1635 మందికి నియామక పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క), పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, కె.కేశవరావు, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ..గత ప్రభుత్వం వివిధ శాఖలకు సంబం ధించిన నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నదనీ, ఉద్యోగాలు ఇవ్వడం బాధ్యతగా భావించలేదని విమర్శించారు. ఉద్యోగాల కోసం నిరీక్షించి..నిరీక్షించి ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయే పరిస్థితిని కేసీఆర్ తెచ్చుకున్నారన్నారు. నిరుద్యోగ జంగ్ సైరన్ మోగించిన నాడు వాళ్ల ఉద్యోగాలు ఊడితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలొస్తాయని చెప్పాననీ, ఇప్పుడు అదే జరుగుతున్నదని చెప్పారు. తమ పార్టీ కార్యకర్తల కంటే ఎక్కువ కష్టపడి కాంగ్రెస్‌ను గెలిపించిన నిరుద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 90రోజుల్లోనే ప్రమాణ స్వీకారం చేసిన చోటే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని చెప్పారు. దసరా పండగ నాడు ఉద్యోగం పొందిన కుటుంబాల్లో ఆనందం చూడాలనే 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. వందలాది మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కాబోతున్న ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌ను వరదల నుంచి కాపాడి తాగు, సాగునీటిని అందించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజినీర్లను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణంలో పాలుపంచుకుని ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా నిర్మించాలని యువ ఇంజినీర్లకు సూచించారు. హైదరాబాద్‌లో చార్మినార్, ఉస్మానియా ఆస్పత్రి, అసెంబ్లీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం లాంటి ఎన్నో చారిత్రాత్మక, అద్భుత కట్టడాలున్నాయని వివరించారు. వందేండ్ల తెలంగాణ ఒకవైపు.. పదేండ్ల దుర్మార్గం మరోవైపు స్పష్టంగా కనిపించిం దన్నారు. కాళేశ్వరం కట్టినవారిని ఆదర్శంగా తీసుకుం టారో..నాగార్జున సాగర్‌ను కట్టిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఆలోచిం చుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయిన కవితకు ఎమ్మెల్సీ, మరో బంధువుకు ప్లానింగ్ కమిటీ ఉపాధ్యక్షులు పదవిని కేసీఆర్ ఇచ్చుకున్నారనీ, 2015లో నోటిఫికేషన్లు ఇచ్చిన వాళ్ళకు నేటికీ ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం గొప్పతనాన్ని, విద్యార్థి నిరుద్యోగుల త్యాగాలను కేసీఆర్ కవచంగా మార్చు కున్నారని విమర్శించారు. ప్రజలు పసిగట్టి బుద్ధిచెప్పడంతో ఆ ముసుగు తొలగించుకుని ఇప్పుడు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. అక్టోబర్ తొమ్మిదో తేదీన 11,063 మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించబోతున్నామని మరోమారు ప్రకటించారు. ఇది తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి, బాధ్యతకు నిదర్శనమన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీని ప్రక్షాళన చేసి తీరుతాం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ మురికిని ప్రక్షాళన చేయడం ఆపబోమనీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ జరుగుతుందని మరోమారు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రైతన్నల బలిదానాలకు రేవంత్‌రెడ్డి కారణం

(మొదటి తరువాయి)

చేశారు. 'ఓవైపు సాగునీటి సంక్షోభం. మరోవైపు రుణమాఫీ ద్రోహం.ఇంకోవైపు రైతు భరోసా మోసం. కౌలు రైతులకూ అందని సాయం' అంటూ విమర్శించారు.రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం నెలకొందని తెలిపారు. వందలాది మంది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ఈ ప్రభుత్వంలో చలనం లేదని విమర్శిం చారు. సీఎం రేవంత్‌రెడ్డికి సోయి లేదని, ప్రభుత్వానికి బాధ్యత లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండగలా మార్చిం దన్నారు. రైతన్నల చేతిలో దండన తప్పదని అన్నారు. 'అన్నదాతలారా ఆత్మస్థైర్యం కోల్పోకండి..! ముంచే రోజులు పోతారు.మళ్లీ మంచి రోజులొస్తారు' జై కిసాన్ అంటూ వ్యాఖ్యానించారు. కాగా రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు? అని పోస్టు చేశారు. మహి ళలకు వంద రోజుల్లోనే నెలకు రూ.2500, అవ్వ, తాతలకు నెలకు రూ. 4000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? అని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.మూసీ సుందరీకరణ పేరిట రూ. లక్షన్నర కోట్లు లూటీకి తెరతీసిన ఘనుడు ఎవరు? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేసేదానికి మనసురాట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశు భ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుకోవాలా? అని నిలదీశారు. తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం? బతుకమ్మ అంటే గిట్టదా?పట్టదా? ఈ ముఖ్యమంత్రికి? సీఎంను ప్రశ్నించారు.

# మూసీ సుందరీకరణ రెండేండ్ల తర్వాతే!

(మొదటి తరువాయి)

మొదలవుతాయని, అప్పటివరకు కనీసం కాగితాలపై కూడా ప్రణాళికలు రూపొందించే ఆలోచనేలేదని తెలిసింది. దీనిని బట్టి మూసీ సుందరీకరణ మొదలుకావాలంటే మరో రెండేండ్లు ఆగాల్సిందే.స్వాధీనమే అసలు సమస్య మూసీ ప్రక్షాళన పర్వంలో 45 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న రెసిడెన్షియల్, ఇండస్ట్రియల్, మతపరమైన స్థలాలను స్వాధీనం చేసుకోవడమే పెద్ద సవాలుగా మారనున్నది. ఇప్పటికే రివర్ బెడ్‌లో ఉన్న నిర్మాణాల గుర్తింపుతో హైదరాబాద్ అల్లకల్లోలమైంది. ప్రాథమికంగా 16వేల నిర్మాణాలు అని చెప్పినా మార్కింగ్ తర్వాత ఆ సంఖ్య 40వేలకు పైనే ఉందని అంచనాకు వచ్చారు. ఎఫ్‌ఆర్‌ఎల్ పేరిట గీసిన గీతలతో మూసీలో కొట్టుకుపోయే నిర్మాణాలు లక్షన్నరపైనే ఉంటుందనే వెల్లడైంది. ఇక బఫర్ జోన్ పరిధి కూడా నిర్ధారణ జరిగితే ఈ సంఖ్య మరో రెండు లక్షలు దాటే అవకాశం ఉందని మూసీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఈ లెక్కన ప్రభుత్వ భూము ల్లో నివాసితులుగా ఉన్న వారి తరలింపు సులభంగానే జరిగింది.కానీ పట్టా భూము లు, అన్ని అనుమతులతో చేపట్టిన లే అవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసుకుని, అధికారిక అపార్టుమెంట్లలో ఉంటున్న వారిని ఆస్తుల స్వాధీనం సాధ్యమయ్యే పని కాదు. ఇప్పటికే జనాలు తమ నివాసాలను కాపాడుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయి స్తున్నారు. దీంతో మూసీ ప్రక్షాళన మరింత జాప్యం కానున్నది. అయినా భూములు స్వాధీనం తర్వాతే మూసీ బ్యూటీఫికేషన్ పనులు చేపట్టాలని ఎంఆర్‌డీసీఎల్ అధికారులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీ గోల్డెన్ గ్యారెంటీ

(మొదటి తరువాయి)

తెలంగాణలో రైతు రుణమాఫీ అంటూ ప్రస్తావించారు. 'ఎన్నికల వేళ రుణ మాఫీ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ పథకాన్ని అమలు చేయలేదు. ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ అలానే చేస్తుంది' అంటూ మోడీ చేసిన విమర్శలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఆదివారం ప్రధాని మోడీకి బహిరంగ లేఖ రాశారు. మీ ప్రకటన ఆవేదనను, ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వాస్తవాలివే అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి లేఖలోని అంశాలివే 'ప్రియమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ.తెలంగాణలో రైతుల రుణమాఫీ గురించి మీరు ప్రస్తావించారు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రుణమాఫీని విజయవంతంగా అమలు చేశాం. పథకం అమలు గురించిన వాస్తవాలను మీతో పంచుకోవాలని అనుకుంటున్నా. వాగ్దానం చేసిన విధంగా రూ.2లక్షల రుణాన్ని పూర్తిగా మాఫీ చేశాం. మొత్తం 22,22,067 మంది రైతులకు, రూ.17,869.22 కోట్లు వారి ఖాతాల్లో వేశాం. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇదే అతిపెద్ద వ్యవసాయ రుణమాఫీ. రూ.2లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులకు పైమొత్తాన్ని చెల్లించిన తర్వాత రుణమాఫీ అమలు చేస్తున్నాం. కాంగ్రెస్ గ్యారెంటీ గోల్డెన్ గ్యారెంటీ అని అన్నదాతలు నమ్ముతున్నారు. వారి సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అంకితభావాన్ని మీరు శంకించలేరు. వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ సర్కారు నమూనాగా నిలుస్తున్నది. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ఈ ప్రయత్నంలో ప్రధానిగా మీ పూర్తి సహకారం, మార్గదర్శకత్వాన్ని నేను అభ్యర్థిస్తున్నా' అని పేర్కొన్నారు.

## అమెరికాను చూసి ప్రపంచం నవ్వుతోంది



(మొదటి తరువాయి)

అమెరికా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తానని, హింసాత్మక నేరాలను ఎదుర్కొంటానని, దక్షిణ సరిహద్దు ద్వారా సాగే అక్రమ వలసలను అణిచివేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. 'ప్రతిదీ ఉత్తమంగా ఉండాలి," అని అతను చెప్పాడు. "మనం అత్యుత్తమ పాఠశాలలను కలిగి ఉండాలి. మనకు బలమైన సరిహద్దులు ఉండాలి. చెడ్డ వ్యక్తులు వచ్చి మమ్మల్ని బాధపెట్టడం మాకు ఇష్టం లేదు. మళ్లీ వస్తువులను నిర్మించే, విషయాలను మెరుగుపరిచే, మరోసారి నక్షత్రాలను లక్ష్యంగా చేసుకునే దేశానికి మీరు అర్హులు. మరోసారి మీరు పోయిన గౌరవాన్ని తిరిగి పొందుతారు. మేము నాలుగేండ్ల క్రితం గౌరవాన్ని పొందాలనుకుంటున్నాం" అని అతను చెప్పాడు. ప్రపంచం మొత్తం మనల్ని గౌరవించింది. వారు మనల్ని గౌరవించారు. ఎప్పుడూ గౌరవించని దానికంటే ఎక్కువగా గౌరవించారు. ఇప్పుడు వారు మనల్ని చూసి నవ్వుతున్నారు.

## మసీదుపై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

(మొదటి తరువాయి)

వందలాది మంది ఆశ్రయం పొందుతున్నారని గాజా పౌర రక్షణ సంస్థ ప్రతినిధి మహమూద్ బస్సాల్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ దళాలు బాంబులతో మసీదుపై దాడి చేశాయని, ఈ దాష్టీక దాడిలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా, ఈ దాడిని ఎప్పటిలాగే ఇజ్రాయిల్ నిస్సిగ్గుగా సమర్థించుకుంది. ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహిస్తున్నారని, అందుకనే తాము దాడులకు పాల్పడ్డామని పేర్కొంది. ఈ మేరకు ఇజ్రాయిల్ సైన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. డెయిర్ అల్ %-% బలాహ్ ప్రాంతంలో గతంలో షుహాద్ అల్-అక్సా మసీదుగా ఉన్న నిర్మాణంలో హమాస్ ఉగ్రవాదులు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహిస్తున్నారని, వాకె లక్ష్యంగా దాడి జరిపినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ నరమేధానికి ఈ నెల 7తో ఏడాది పూర్తి అవుతుంది. గాజాలో పాలస్తీనా పౌరులను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానవీయ దాడులకు ప్రతిదాడిగా అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయిల్‌పై బాంబుల వర్షం కురిపించింది.

## దేశానికి ఆదర్శంగా కొత్త రెవిన్యూ చట్టం

(మొదటి తరువాయి)

వ్యవస్థను ప్రక్షాళన చేసి సామాన్యునికి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కొత్త రెవెన్యూ చట్టం రాకముందే ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమిస్తామని చెప్పారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామనీ, అక్కడ ఎదురయ్యే సమస్యలను పరిగణనలోకి తీసుకుని కొత్త చట్టాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. ధరణి పోర్టల్, ఆర్వోఆర్ చట్టం-2020 వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ఒక్క తిరుమలగిరి మండలంలో 4,380 ఎకరాల్లో సర్వే నిర్వహిస్తే 1,300 ఎకరాల్లో మోఖా మీద లేని వారికి పాసు బుక్కులు ఉన్నాయనే విషయం బహిర్గతమయిందని వివరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఏ మాత్రం రాజీ పడొద్దని వారికి సూచించారు. వాటి పరిరక్షణ కోసం రికార్డుల డిజిటలైజేషన్ చేపట్టనున్నట్టు వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగులకు సంబంధించి జాబ్ చార్ట్ రూపొందించాలనీ, ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరించనున్నట్టు తెలిపారు. 33 జిల్లాల్లోని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సృష్టిస్తామని పేర్కొన్నారు.

## మీ రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

(మొదటి తరువాయి)

అరవింద్ కేజ్రీవాల్ సవాలు విసిరారు. అలా చేస్తే ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ తరఫున ప్రచారం చేస్తానని చెప్పారు. జార?ండ్, మహారాష్ట్రలతో పాటే నవంబరులో ఢిల్లీ శాసనసభకు కూడా ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు ఎన్నికలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఆదివారం నిర్వహించిన 'జనతా కీ అదాలత్' కార్యక్రమంలో కేజ్రీవాల్ ప్రసంగిస్తూ రాష్ట్రాలలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీ ఓటమి తప్పదని అన్నారు. 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలంటే ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగం' అని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు త్వరలోనే కుప్పకూలుతాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయని తెలిపారు. తమ ప్రభుత్వం విద్యుత్, నీరు, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు పుణ్యక్షేత్రాల సందర్శన, ఆరోగ్య రక్షణ, విద వంటి ఆరు ఉచిత సేవలు అందించిందని చెప్పారు. ప్రజలు పొరబాటున బీజేపీకి ఓటేస్తే ఈ ఆరు ప్రయోజనాలూ కోల్పోతారని హెచ్చరించారు.

## పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి నాంది

(మొదటి తరువాయి)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గోవా-సికింద్రాబాద్ రైలును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి గోవాకు డైరెక్టుగా రైలు నడపాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరగానే అంగీకరించారని తెలిపారు. 20 గంటలపాటు సాగే ఈ ప్రయాణం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, గోవా రాష్ట్రాల మధ్య పర్యాటక, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి మరింత దోహదపడుతుందన్నారు. ఈ బైవీక్లీ రైలు బుధ, శు క్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హొస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ.. వాస్కోడగామా చేరుకుం టుందని వివరించారు. ప్రతి గురు, శనివారాల్లో వాస్కోడిగామా నుంచి తిరుగు ప్రయాణం అవుతుందని చెప్పారు. తెలంగాణలో పదేండ్లలో కొత్త రైల్వే లైన్లు, విద్యుదీకరణ, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు చాలా వరకు పూర్త య్యాయనీ, దక్షిణమధ్య రైల్వే రీజియన్లో దాదాపుగా ఎలక్ట్రిఫికేషన్ (విద్యుదీకరణ) పూర్తయిందని వివరించారు. సికింద్రాబాద్ (రూ.715 కోట్లు), కాచిగూడ (రూ.425 కోట్లు), నాంపల్లి (రూ.429 కోట్లు) స్టేషన్ల ఆధునీకరణ, అత్యాధునిక వసతులతో చర్లపల్లి టర్మినల్(రూ. 415 కోట్లు) అభివృద్ధి చేశామని వివరించారు. ఢిల్లీ తర్వాత అత్యధిక వందేభారత్ రైళ్లు సికింద్రాబాద్ నుంచే నడుస్తున్నాయనీ, అవన్నీ వంద శాతం ఆక్యుపెన్సీ కలిగి ఉన్నాయని చెప్పారు. మూడోసారి మోడీ ప్రధాని కాగానే వంద రోజుల్లో రూ. 4,109 కోట్ల అంచనా వ్యయంతో భద్రాచలం-మల్కాన్‌గిరి మధ్య 173 కి.మీ.ల ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేశామని తెలిపారు. జహీరాబాద్ లో రూ. 2,361 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణానికి పచ్చజెండా ఊపిందన్నారు. హైదరాబాద్-నాగ్‌పూర్ మధ్య రూ.6,661 కోట్లతో జాతీయ రహదారుల అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు.

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు

-ఏ ప్రభుత్వమైనా అధికారులు భాగస్వాములుగా ఉండాలి
-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
-బతుకమ్మ ఘాట్ల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి
-మహిళలను ఇబ్బందులు పెడుతున్న మునిసిపల్ పాలకవర్గం
-మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్స్ గారు పదవికి రాజీనామా చేయాలి
-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్



ప్రజా స్వేచ్ఛ సిద్ధిపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కొందరు అధికారులు తమ ఇష్టం వచ్చినట్లుగా చేస్తున్నారని ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వము అధికారంలో ఉన్న అధికారులు ప్రభుత్వములో భాగస్వాములు కావాలని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసే పథకాలను ప్రజలకు దగ్గరగా తీసుకపోవడంలో అధికారులు సిబ్బంది పాత్ర ఉందని అన్నారు. కొందరు అధికారులు ఇంకా కేసీఆర్ ప్రభుత్వం ఉందని భ్రమలో ఉన్నారని ఇప్పటికైనా అలాంటి అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడి కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని అన్నారు. ఇలా ప్రవర్తించడం పట్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇబ్బందులు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సిద్ధిపేట పట్టణంలోని పలు చెరువుల వద్ద బతుకమ్మను వేసేందుకు చెరువులోకి వచ్చే మహిళలు ఇబ్బందులు పడుతున్నారని సరైన విద్యుత్ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. బతుకమ్మ ఘాట్లను శుభ్రంగా ఉంచడంలో మునిసిపల్ పాలకవర్గం విఫలమైందని అన్నారు. అధికారులు కూడా పాలకవర్గానికి తొత్తులుగా మారారని అన్నారు. మహిళలకు సౌకర్యాలు కల్పించడంలో మునిసిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు విఫలమై అయినందున వెంటనే నైతిక బాధ్యత వహించే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇలాగే వివరిస్తే ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ మంత్రులు పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్ యువజన నాయకులు నజ్జు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు**

# రాజకీయం అనేది సేవా లేక ఉద్యోగమా

ప్రజా స్వేచ్ఛ

రాజకీయ నాయకులకు పెన్షన్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది ఈ కారణాన్ని షేర్ చేయండి & మద్దతు ఇవ్వండి ఇప్పుడు ఓ నేత సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసి మీ అంచనాకు పంపారు.ప్రియమైన / గౌరవనీయులైన భారతదేశ పౌరులారా... మీరు ఈ సందేశాన్ని చదవవలసిందిగా అభ్యర్థించబడ్డారు మరియు మీరు అంగీకరిస్తే, దయచేసి మీ పరిచయంలో ఉన్న వ్యక్తులందరికీ పంపండి మరియు తదుపరి కూడా ఫార్వార్డ్ చేయమని వారిని అడగండి. మూడు రోజుల్లో, ఈ సందేశం మొత్తం భారతదేశంలో ఉంటుంది. భారతదేశంలో ప్రతి పౌరుడు స్వరం పెంచాలి. బిబి2018 మెరుగుదల చట్టంఎంపిలకు పెన్షన్ రాకూడదు ఎందుకంటే రాజకీయాలు ఉద్యోగం లేదా ఉద్యోగం కాదు, ఉచిత సేవ. - రాజకీయం అంటే ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికలు, పదవీ విరమణ లేదు, కానీ మళ్లీ అదే పరిస్థితిలో మళ్లీ ఎన్నిక కావచ్చు. (ప్రస్తుతం వారు 5 సంవత్సరాల సర్వీస్ తర్వాత పెన్షన్ పొందుతారు).ఇందులో మరో లోపం ఏమిటంటే, ఒక వ్యక్తి మొదట కౌన్సిలర్‌గా ఉండి, శాసనసభ్యుడిగా, ఆ తర్వాత ఎంపీగా ఉంటే, అతనికి ఒకటి కాదు మూడు పింఛన్లు వస్తాయి.దీన్ని అరికట్టడానికి తక్షణమే చట్టం చేయాల్సిన దేశ పౌరులకు ఇది ఘోర ద్రోహం...సెంట్రల్ పే కమిషన్‌తో ఎంపీల జీత భత్యాలను సవరిస్తున్నారు....దీన్ని ఆదాయపు పన్ను పరిధిలోకి తీసుకురావాలి....ప్రస్తుతం ఎంపీలు తమకే ఓటు వేసి ఇష్టారాజ్యంగా జీతాలు, అలవెన్సులు పెంచుకుంటున్నారని, ఆ సమయంలో అన్ని పార్టీలు ఏకమయ్యాయన్నారు.ఎంపీల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను విస్మరించాలి.. భారత ప్రజారోగ్యం వంటి ఆరోగ్య సంరక్షణ ఇతర పౌరుల మాదిరిగానే వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. వారి స్వంత ఖర్చుతో




చేస్తారు. వారికి విద్యుత్, నీరు మరియు ఫోన్ బిల్లు వంటి అన్ని రాయితీలు ముగించాలి. (వారు ఇలాంటి అనేక రాయితీలను పొందడమే కాకుండా వాటిని క్రమం తప్పకుండా పెంచుతారు) -నేరస్తులను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించాలి, శిక్షాస్పద రికార్డులు, నేరారోపణలు మరియు సంకల్పం ఉన్న అనుమానాస్పద వ్యక్తులు, గత లేదా ప్రస్తుత పార్లమెంటు నుండి నిషేధించబడాలి.కార్యాలయంలోని రాజకీయ నాయకుల వల్ల వారి వల్ల కలిగే ఆర్థిక నష్టాలు, వారి నుండి కూడా రికవరీ చేయాలి, వారి నామినీలు, ఆస్తులు - సాధారణ పౌరులకు వర్తించే నిబంధనలను ఎంపీలు కూడా పాటించాలి.పౌరులకు LPG గ్యాస్ సబ్సిడీపై మినహాయింపు ఉండదు... MPలు మరియు MLA లకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, & పార్లమెంట్ క్యాంటీన్‌లో సబ్సిడీ ఆహారంతో సహా ఇతర సబ్సిడీలు ఉపసంహరించబడవు.పార్లమెంట్‌లో పనిచేయడం గౌరవం, దోపిడీకి లాభదాయకమైన వృత్తి కాదు.ఉచిత రైలు మరియు విమాన ప్రయాణాలు నిలిపివేయాలి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వారి సరదాలను సామాన్యుడు ఎందుకు భరించాలి? ప్రతి వ్యక్తి కనీసం ఇరవై మందితో కమ్యూనికేట్ చేస్తే, భారతదేశంలో చాలా మంది వ్యక్తులు ఈ సందేశాన్ని పొందడానికి మూడు రోజులు మాత్రమే పడుతుంది.ఈ సమస్యను లేవనెత్తడానికి ఇదే సరైన సమయం అని మీరు అనుకోలేదా?

### నేను ఒప్పందంలో ఉన్నాను

మీరు పైన పేర్కొన్నదానితో ఏకీభవిస్తే, దాన్ని ఫార్వార్డ్ చేయండి.కాకపోతే, దాన్ని తొలగించండి.మీరు నా 20o మందిలో ఒకరు, దయచేసి దీన్ని కొనసాగించండి...

ధన్యవాదాలు

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు**

## రుణమాఫీ కాని వారు ఈ పని చేయండి



ప్రజా స్వేచ్ఛ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

రూ.2 లక్షలకు పైగా ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ జరగలేదు.అలాంటి వారందరూ రూ.2 లక్షల కంటే పైన ఉన్న అమౌంట్ బ్యాంకులలో చెల్లించండి.ఆ తర్వాత వెంటనే వారికి కూడా రుణమాఫీ చేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అలాగే రూ. 2 లక్షల లోపు క్రాప్ లోన్ ఉండి,ఏదైనా కారణం చేత మాఫీ జరగకపోయి ఉంటే వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. రైతుల సమస్యల కోసం ప్రతి కలెక్టరేట్లో ఒక స్పెషల్ కౌంటర్ ఏర్పాటు చేశామని, ఏదైనా కారణం చేత ఇంకా రుణమాఫీ కానివారు ఉంటే కలెక్టరేట్ వెళ్లి సంబంధిత సమస్య గురించి ఫిర్యాదు చేయండని సూచించారు.అధికారులు మీ సమస్యకు పరిష్కారం చూపిస్తారని,తగిన అర్హతలు ఉంటే మీ క్రాప్ లోన్ తప్పకుండా మాఫీ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.అంతేకానీ రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే రోడ్డు ఎక్కకండని,కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి మీ సమస్యను సాల్వ్ చేసుకోమని రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి చేశారు.రూ.2 లక్షలకు పైగా ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ జరగలేదు.అలాంటి వారందరూ రూ.2 లక్షల కంటే పైన ఉన్న అమౌంట్ బ్యాంకులలో చెల్లించండి.ఆ తర్వాత వెంటనే వారికి కూడా రుణమాఫీ చేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అలాగే రూ. 2 లక్షల లోపు క్రాప్ లోన్ ఉండి,ఏదైనా కారణం చేత మాఫీ జరగకపోయి ఉంటే వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. రైతుల సమస్యల కోసం ప్రతి కలెక్టరేట్లో ఒక స్పెషల్ కౌంటర్ ఏర్పాటు చేశామని, ఏదైనా కారణం చేత ఇంకా రుణమాఫీ కానివారు ఉంటే కలెక్టరేట్ వెళ్లి సంబంధిత సమస్య గురించి ఫిర్యాదు చేయండని సూచించారు.అధికారులు మీ సమస్యకు పరిష్కారం చూపిస్తారని,తగిన అర్హతలు ఉంటే మీ క్రాప్ లోన్ తప్పకుండా మాఫీ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.అంతేకానీ రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే రోడ్డు ఎక్కకండని,కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి మీ సమస్యను సాల్వ్ చేసుకోమని రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి చేశారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు**

## బ్యాక్ టు సెరెనిటీ కోర్టుయార్డ్ స్టేకేషన్ రీసార్ట్ ప్రారంభోత్సవ పూజ మహోత్సవం

ప్రజా స్వేచ్ఛ




ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని జనహర్ష నుండి లింగంపల్లి వెళ్లే దారిలో టీపీసీసీ లీగల్ సెల్ రంగా రెడ్డి జిల్లా చైర్మన్, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొడ్డు శ్రీవాణి బిక్షపతి గౌడ్ నేతృత్వంలోని బ్యాక్ టు సెరెనిటీ కోర్టుయార్డ్ స్టేకేషన్ రీసార్ట్స్ ప్రారంభోత్సవ పూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిలుగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్ బి నగర్ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్ లు కోషిక ఐలయ్య,కళ్యాణ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే. గురునాద్ రెడ్డి, రాయపోల్ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మూర్తి,వాజిద్, వంశీ ధర్ రెడ్డి,సతీష్ గౌడ్,శేఖర్,టోనీ,సల్మాన్ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ హౌస్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న పొన్నంఅశోక్ గౌడ్



ప్రజా స్వేచ్ఛ

ఈరోజు 6.10.2020 నాలుగు నాడు మన బోర్డు బిక్షపతి గౌడ్ చైర్మన్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫామ్ హౌస్ ఓపెనింగ్ పూజ సెర్మనీకి మర్యాదపూర్వకంగా గౌరవనీయులైన పొన్నం అశోక్ గౌడ్ గారిని చైర్మన్ డిపి సీసీఎల్ లీగల్ హ్యూమం రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ ఆఫ్ కాంగ్రెస్ ఇన్వైటెడ్ చేయడం జరిగినది తిరుపతి వర్మ గారిని వైస్ చైర్మన్ టిపిసిసి మరియు కిషన్ రాజ్ చౌహాన్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ లీగల్ సేల్ ఆర్టీఐ డిపార్ట్మెంట్ ఉమెన్ రైట్స్ బాల తిరుపతి కన్వీనర్ విజయ్కుమార్ కన్వీనర్ చంద్రశేఖర్ జాయింట్ కన్వీనర్ ఏ పద్మావతి లీగల్ సేల్ మెంబర్ మరియు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఈ కార్యక్రమంలో

భారీగా పెరుగుతున్ననిత్య అవసర

# సరుకులు, టమాటా, ఉల్లి ధరలు

ప్రజా స్వేచ్ఛ

- నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మరో భారం పడుతోంది.
- వర్షాలు,వరదలతో ఇతర రాష్ట్రాల్లో దిగుబడి తగ్గడంతో ఏపీ,టీజీలో టమాటా,ఉల్లి ధరలు ఎగబాకుతున్నాయి. గతవారం ఉల్లి కిలో రూ. 60ఉండగా, ఇప్పుడు రూ.80కి చేరింది. టమాటా ధర గతవారం రూ. 50-60 ఉండగా ఇప్పుడు రూ.80-90 దసరా నాటికి రేట్లు రూ.100 దాటే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



# ప్రియాంక హత్య కేసు నిందితురాలు మంజుల అరెస్ట్

**-రిమాండ్ కు తరలించినట్లు తెలిపిన బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ చౌదరి**






**కూకట్ పల్లి అక్టోబర్ 6,(ప్రజా స్వేచ్ఛ**

కూకట్ పల్లిలో ప్రియాంక అనే మహిళను హత్య చేసిన నిందితురాలు మంజులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ అదనాపూర్ డిసిపి సత్యనారాయణ లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి భాగ్యనగర్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రియాంక అనే మహిళ వ్యభిచారం చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. ఇదే వృత్తిలో ఉన్న మంజుల ఎల్లంబండా ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో నివసిస్తూ వ్యభిచారం వృత్తి కొనసాగిస్తుంది. ఇదే సమయంలో ఇద్దరు మధ్య స్నేహం ఏర్పడి ప్రియాంక దగ్గర ఉన్న చెవి పోగులు, వెండి ఆభరణాలు మందుల దగ్గర దాచి పెట్టింది. గత నెల 30వ తేదీన తన బంగారు వెండి వస్తువులు ఇవ్వాలని మంజులను కోరగా అందుకు ఆమె నిరాకరించింది. దీనితో ప్రియాంక తనకు తెలిసిన వారితో మంజులను బెదిరించి బంగారు చెవిపోగులు వెండి అభరణాలను తీసుకున్నది. దీంతో ప్రియాంకతో తనకు ప్రాణహాని ఉన్నదని గుర్తించిన మంజుల ప్రియాంకను తన ఇంటికి తీసుకువెళ్లి బాగా మద్యం తాగించి అనంతరం ప్రియాంక స్కూటీ పైన కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోధా అపార్ట్మెంట్ ముందున్న ఉదాశీన్ మటం ఖాళీ స్థలంలో చెత్తకుప్పలో పడవేసి తన వెంట తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి హత్య చేసిన మంజుల నేరం తన మీదికి రాకుండా ప్రియాంకపై అత్యాచారం చేసి హత్య చేశారని నమ్మించడానికి ప్రియాంక బట్టలు మొత్తం చింపి మరియు ప్రియాంక యోని పై భాగంలో మొత్తం ఓపెన్ చేసి పెట్టి వెళ్లిపోయినట్లు నిందితురాలు మంజుల అంగీకరించింది అని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు డైరెక్ట్ చేస్తున్న తరుణంలో నిందితురాలు మంజూలను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం తనే చేసినట్లు అంగీకరించారు. దీంతో అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సత్యనారాయణ, కూకట్ పల్లి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ముత్తు సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మన గోటి కృష్ణయ్య గారి విగ్రహం ఆవిష్కరణ





**-ఆవిష్కరించిన కుమ్మర సంఘం అధ్యక్షులు నడికూడా జయంత్ రావు**

**ప్రజా స్వేచ్ఛ**

తేదీ:06-10-2024 ఆదివారం రోజున ఉదయం గం:11:00 లకు నల్లగొండ జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు కీ:శే నిమ్మనగోటి కృష్ణయ్య గారి విగ్రహం వారి వ్యవసాయ క్షేత్రం లో ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర కుమ్మరసంఘం అధ్యక్షులు శ్రీ నడికుడ జయంత్ రావుగారుఐ మరుయు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న వారు, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శ్రీ మల్కాజిగిరి దయానంద్ గారు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కుమ్మరి లక్ష్మి నారాయణ రాష్ట్ర కోశాధికారి శ్రీ ఆమంచి రాజలింగము గారు,రాష్ట్ర ఉద్యోగ విభాగం అధ్యక్షులు శ్రీ శ్యామ్ కుమార్ గారు, ,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఏడుకొండల వేంకటేశం గారు,రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు శ్రీ రాచకొండ కిష్టయ్య గారు,రాష్ట్ర యవత విభాగం అధ్యక్షులు శ్రీ ఏరుకొండ శ్రీనివాస్ గారు, వృత్తి విభాగం అధ్యక్షులు శ్రీ గుండాల గోవర్ధన గారు, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు,శ్రీ ఎగ్రిశెట్టి వీరయ్య గారు, శ్రీ నిమ్మలూరి శ్రీనివాస్ గారు,రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ జిల్లెల శంకర్ గారు, రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీ ఎగ్రిశెట్టి బాల్ రాజ్ గారు,ఎల్.బి.నగర్ నియోజకవర్గం అధ్యక్షులు శ్రీ నడికుడ అశోక్ గారు,శ్రీ మల్కాజిగిరి యాదయ్య గారు, గోల్కొండ కుమ్మర్ల తొలి బోనం జాతర కన్వీనర్ శ్రీ ఎర్నెల్లి శంకర్ గారు, కో- కన్వీనర్గా శ్రీ కుమ్మరి మల్లేశ్ గారు, నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రముఖ నాయకులు,మరియు పాల్గొని నాయకులు, నిమ్మన గోటి కృష్ణయ్య గారికి ఘనంగా నివాళులు అర్పించారు,

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు

# పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ**

నేడు ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని 45వ డివిజన్ కార్పోరేటర్ పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగెం శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ నందు 5వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు నడక సాదకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఈ పేరు చెబితేనే గుర్తొస్తుంది తెలంగాణ సాంస్కృతిక వైభవం. మానవ జీవితానికి ప్రకృతితో పెనవేసుకున్న బంధం. సాంప్రదాయాలకు ప్రాధాన్యత నిచ్చే తెలంగాణ రాష్ట్ర ఉత్సవం బతుకమ్మ. ప్రతి సంవత్సరం తెలంగాణ సాంప్రదాయాలకు చిహ్నంగా ఉన్న బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని. ఈ సంవత్సరం కూడా బతుకమ్మ వేడుకలు ప్రస్తుతం అంగరంగ వైభవంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుతున్నామని అన్నారు. బతుకమ్మ వేడుకలలో తొమ్మిదిరోజులు రకరకాలుగా గౌరమ్మను మహిళలు పూజిస్తున్నారని



ఒక్కో రోజు ఒక్కో రకమైన ప్రసాదాన్ని తయారు చేసి గౌరమ్మకు నైవేద్యంగా సమర్పించి అందరూ సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నారు. తాము సౌభాగ్యవతులుగా జీవించాలని, పాడిపంటలతో, పిల్లా జెల్లలతో సంతోషంగా జీవించాలని పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళ సోదరీమణులు ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ సంబరాలు ఘనంగా సంతోషంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన బతుకమ్మ వేడుకల్లో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



కార్యదర్శి కొండమీద వెంకట్, కోశాధికారి పిల్లి సుదర్శన్, సభ్యులు దామోదర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బుర్రి ఇందిరా, పద్మ,కళ్యాణి, రమాదేవి, ఉదయ లక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించాలి

**-కొల్చారం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు**

**మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**



మెదక్ జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించి, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ కోరినట్లు కొల్చారం మండలం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జగద్గిరిగుట్టలో వడ్డెర సంఘం సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర MBC చైర్మన్ జేరిపేటి జైపాల్, వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య, స్థానిక కార్పోరేటర్ దండుగుల జగన్ తో పాటు కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరుపేటి జైపాల్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సమకాలీనుడని, దేశ స్వాతంత్రం కొరకు తిరుగులేని పోరాటం చేసిన యోధుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు రాజీలేని పోరాటం చేసిన ధీరుడు అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ మీద వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు కొమ్ము రాజుల శేఖర్, రాష్ట్ర సెక్రెటరీ శివరాత్రి వెంకటేష్, రాష్ట్ర కార్మిక శాఖ నాయకులు కొమ్మరాజల శ్రీనివాస్, కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు, నాయకులు భాగయ్య, శేఖర్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరథి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6ప్రజా స్వేచ్ఛ**

చింతల్ లోని భాగ్యరధి జూనియర్ కళాశాలలో ఐదవ రోజున బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు.విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అలరించారు.ఆటపాటలతో సాంప్రదాయ వేషాధారణతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ గౌరీదేవిని పూజించారు.విద్యార్థులు బతుకమ్మలను నిమజ్జనం చేసి ఒకరినొకరు తాము తెచ్చుకున్న సద్దులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎన్. వెంకట్ రెడ్డి, సిహెచ్.గోవిందరెడ్డి, జి.రమేష్ బాబు, కె. రామకృష్ణ ,ఎన్.జై శంకర్ గౌడ్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేసిన ఆదిత్య కాలనీ వాసులు



**శేరిలింగంపల్లి అక్టోబర్ 6,ప్రజా స్వేచ్ఛ**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా ఆదిత్య నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని, కరెంట్ అంతరాయం పై చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్స్ విధి దీపాలను ఏర్పాటు చేయాలని, పి ఎస్ సి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అదిత్య నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎక్కువ ప్రెజర్ తో నీటి విడుదల చేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మంచి నీరు వదలడం జరుగుతుంది అని , ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తామని ,విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వరమే చేపట్టేలా ప్రణాలికలు చేపట్టాలని, పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని , కొత్త రోడ్డు లో త్వరలోనే వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య నగర్ వాసులు ఖాసీం , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్టే.

**-అమ్మ అంటే ప్రకృతి, ప్రకృతిని రక్షించడమే అమ్మ పూజ ..**

**-అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి**




**గోదావరిఖని అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ** : ఆదివారం రోజు ఎన్టీపీసీ టి టి ఏస్ లోని గణపతి మండపంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ( ఏ బి ఎ పి ) తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు జనగామ తిరుపతి, సుజాత దంపతులు శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, వేద పండితులు వానమామలై రామాచారి వారి శిష్యులు పూజారి జయేంద్ర సరస్వతి ప్రత్యేక పూజలు జరిపించారు .అమ్మవారు జ్ఞానదాయిని, మోక్షదాయిని, సర్వ విద్యా ప్రదాయిని అని అమ్మ అంటే ప్రకృతి అని ఈప్రకృతిని ప్రేమించడం, దానిని వికృతిని చేయక రక్షించడమే అమ్మపూజ అని, అదే మానవ ధర్మమని అన్నారు. ఈర్ష్యను , ఆసత్యం, అహింస, అధర్మం, దురాశను వదలడం, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం, దురాచారాలు, పాపాలు త్యజించి, పరస్త్రీని, పరధనాన్నీ కోరకుండా ఉండటం, ఆత్మస్థైర్యంతో సర్వకార్యాలనూ సాధించడం కోసం మరియు లోకకళ్యానార్థం శరన్నవరాత్రుల పూజలు జరుగుతాయి అని తెలిపారు.అలాగే ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆజగన్మాతను ప్రార్థించినట్లు ఏ బి ఎ పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. ఇక్కడ పూజల అనంతరం ఎ బి సి రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో, కాంట్రాక్టర్లు దాడి శ్రీనివాస్, భక్తులు అధికసంఖ్యలో మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## సుర్వంగా ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పట్టణ అధ్యక్షురాలు గుండు జ్యోతి



**అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట గుండ్ల పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన సుర్వంగా ఎల్లయ్య కుటుంబానికి పరామర్శించి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం 5 కిలోల నూనె క్యాన్ ను ఆర్థిక సాయం అందించిన యాదగిరిగుట్ట టౌన్ మహిళ అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌకుంట్ల బాల్ రెడ్డి, యాదవ నగర్ బాలయ్య, గుండ్లపల్లి లింగం, గుండు నవీన్, గ్రామ పెద్దలు గ్యాద పాక బాల నరసింహ, చంద్రయ్య చారి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్



**అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ:** తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పాగుచ్చం అందజేసి సత్కరించారు.ఆలేరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందుతున్న పథకాలు, అభివృద్ధి పనులు,నియోజకవర్గనికి నలుమూలల వస్తున్న గోదావరి జలాల అంశాలను చర్చించారు.

## ఈటల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు


**-పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్**



**అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ వరంగల్ జిల్లా ప్రతినిధి:** బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటెల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మండిపడ్డారు నగరంలోని 14 వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో నియంతలు శాడిస్టులు,సైకోలు ఎవరో దేశ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. 25 రోజుల్లో 18 వేలకోట్ల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని సైకో అంటే అన్నం పెట్టే రైతులను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు పట్టం కడుతున్న మోదీని ఏమని పిలవాలో ఈటెల రాజేందర్ చెప్పాలన్నారు. గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్ లో ఇండ్లు కోల్పోయిన 1000 కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా బిజెపి సర్కార్ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.ఈటల రాజేందర్ చౌకబారు విమర్శలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని అడుప మహేష్ హితువు పలికారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు.





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి జఫర్గడ్ :** ఈ నెల 3 వ తారీకున జనగామ జిల్లా ధర్మకంచ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. అందులో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు టీ. చరణ్ 600 మీటర్ల పరుగు పందెంలోమొదటిబహుమతి,యం.లావణ్య 400 మీటర్లు పరుగు పందెంలో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇద్దరూ రేపటి నుండి జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ లో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది . వీరిని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీకాంత్, పీఈటీలు బి రాజు, ఏ శ్రీనాథ్, అలాగే ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి...

**-క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బొట్టు రమేష్...**



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి, కేసముద్రం:** క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని బొట్టు రమేష్ తెలిపారు. ఆదివారం నాడు కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా బొట్టు రమేష్ క్రికెట్ ఆడి సందడి చేశారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ..క్రిడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.క్రిడలలో గెలుపు ఓటములుసహజమని,గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలోముందుకువెళ్లాలన్నారు.అలాగే క్రీడలను నిర్వహించే నిర్వాహకులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బెరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,జూకంటి కుమార్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు....

## అభయాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



**అక్టోబర్ 6,ప్రజా స్వేచ్ఛమిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం బైపాస్ వై జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి గుడి కోసం జటావత్ రాము, మాదాసు హనుమయ్య, గోలి యాదగిరి స్వచ్ఛందంగా ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. వీరు మిర్యాలగూడ పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగంలో శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్ ద్వారా అనేక మంది సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను నిజం చేసినవారు.ఈ సందర్భంగా గుడి కమిటీ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, “దాతలపై హనుమాన్ కృప ఎప్పటికీ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను” అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సైదిడ్డి,ఉదయ భాస్కర్ టి ఎన్ బి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రామప్ప కళాశాల డైరెక్టర్ కు జాతీయ ప్రతిభా పురస్కారం అవార్డు.



**అక్టోబర్ 6,ప్రజా స్వేచ్ఛ /హనుమకొండ:** రామప్ప జూనియర్ కళాశాల కరస్పాండెంట్,సెక్రటరీ ఐలీ కర్ణాకర్ ను2024 సంవత్సరానికి గాను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఎస్ పి ఎల్ టి ఓ ( దక్షిణ రాష్ట్రాల ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ )గౌరవాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కర్నాకర్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభా వంతులైన వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిలో తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, విద్యారంగంలో వినూత్న రీతిలో కృషి చేస్తున్నందుకు గాను,సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటున్నందుకు ఈ సత్కారం అందుకొని ఉన్నానని మీడియాకు తెలిపారు.ఈనెల 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం,15వ తేదీన భారత మాజీ రాష్ట్రపతి,మిస్సైల్ కింగ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లో జయంతినీ పురస్కరించుకొని 20వ తేదీన గుంటూరులో జరిగే కార్యక్రమంలో నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డును అందుకుంటున్నట్లు తెలిపారు. ఐలి కరుణాకర్ గౌడ్ బ్రిటన్ (లండన్ )లో ఉన్నత విద్య ను పూర్తి చేసుకుని సామాజిక ఉద్యోగం(సోషల్ వర్కర్)గా చేస్తున్న సమయంలోనే అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు సోషల్ వర్క్ అవార్డు అందుకున్నారు.2016 నుండి వందలాది మంది విద్యార్థులను కేవలం ఇంటర్మీడియట్ విద్యార్హతతో వివిధ శాఖలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే కాకుండా,వాళ్ళ సర్వతో ముఖాభావృద్ధికి తోడ్పటుఅందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కర్నాకర్ కురామప్ప కళాశాల చైర్మన్ తేజస్విని,ఉపాధ్యాయ సిబ్బంది,టిపిటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునీల్ కుమార్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి పాలాభిషేకం చేసిన పెద్దవాగు పరివాహక అన్నదాతలు





**అక్టోబర్ 6,ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ:** ఇటీవల గందమల్ల రిజర్వాయర్ నుండి ఆలేరు పెద్దవాగుకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య నీళ్లు విడుదల చేయడంతో పెద్దవాగు పరివాహక పల్లెపహాడ్ అన్నదాతలు ఆనందంతో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. గత పాలకుల పనితీరు ఎట్లుంది అంటే దున్నపోతు ఈనిందంటే దొడ్ల కట్టలె అన్న సామెతగా ఉంది. ఆనాడు మనకు రావాల్సిన నీళ్లు తపాస్పల్లి నుండి సిద్దిపేటకు అప్పటి మంత్రి హరీష్ రావు తీసుకపోతుంటే అప్పటి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తపాస్పల్లికి పోయి మా నీళు మాకు కావాలి అంటే అప్పటి పాలకులు ఎవరు పట్టించుకోలేదు.అదే విధంగా నవాబ్ పేట రిజర్వాయర్ నుండి అనాటి పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్ రావు నీళు మలుపుకు పోతుంటే ఇక్కడ ఉన్న టిఆర్ఎస్ నాయకులు కూడా ఏ ఒక్కరు పట్టించుకోలేదు. అప్పటి ప్రభుత్వ మంత్రులను అడిగే దమ్ము ధైర్యము ఈ టిఆర్ఎస్ నాయకులకు లేదు. కానీ ఆలేరు ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రభుత్వ విప్ మన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న మంత్రులను ఒప్పించి మెప్పించి గంగమ్మను పరుగులు పెట్టిస్తుంటే ఇది చూసి ఓర్వలేక కొంతమంది టి ఆర్ ఎస్ నాయకులు తట్టుకోలేక మనం చేయలేని పని కాంగ్రెస్ పార్టీ చేస్తుందని టి ఆర్ ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజలు టిఆర్ఎస్ నాయకుల మాటలను గమనించాలి అంటున్న ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ ఓబీసీ సేల్ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య.

## హయత్ నగర్ కోర్టు ప్రారంభోత్సవానికి విచ్చేయించిన పొన్నం ప్రభాకర్




**ప్రజా స్వేచ్ఛ** మిత్రుడు శ్రీ బొడ్డు బిక్షపతి గౌడ్ (టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా మరియు బార్ ప్రెసిడెంట్ హయత్ నగర్ కోర్ట్) గారి ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ బిసి వెల్ఫేర్ మినిస్టర్, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గారికి, శ్రీ మధు యాష్కి గౌడ్ గారు, ఎక్స్ ఎంపీ, టిపిసిసి క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్, పొన్నం అశోక్ గౌడ్ టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ గారికి మరియు టిపీసీసీ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్, కన్వీనర్, జాయింట్ కన్వీనర్స్, మెంబర్స్ అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు మరియు ఇతర న్యాయవాదులు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు.

ఇట్లు

టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్స్

లజిల్లా రమణారావు, పొన్నం రవీందర్ యాదవ్, గుండ్లపల్లి సత్యనారాయణ,

## కూరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### -ఘనంగా నిర్వహించుకున్న పూర్వ విద్యార్థులు




**అక్టోబర్ 6,ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కూరెళ్ళ చుట్టుప్రక్కల గ్రామాలైన తుక్కాపురం , పనక బండ, రాఘవాపురం, పాలడుగు, నర్సపురం, పుల్లాయగూడెం, రాగి బావి, తదితర గ్రామాల నుండి ఈ యొక్క బ్యాచ్ లో మొత్తం 114 మంది విద్యార్థులతో పాఠశాలలో అతిపెద్ద బ్యాచ్ గా నెలకొంది. ఈ సందర్భంగా కూరెళ్ళ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగిందని కార్య నిర్వాకులు భాష బోయిన నరేష్, ఈధుల కంటి మహేందర్ రెడ్డి, అష్రఫ్ అలీ, కన్నెబోయిన మచ్చగిరి, కోట శ్రీనివాస్, తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు కుంభం లక్ష్మి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు నగేష్ , సైదిరెడ్డి , మల్లేశం, బ్రహ్మం,శర్మ , రఫీక్, కృష్ణయ్య, తదితరులతో పాటుగా 2003-2004 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బూడిద బిక్షమయ్య గౌడ్ వీడియోలోని మాటలు అవాస్తవం

### -ఖండించిన గుండాల మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి

### -ఆలేరు నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు ఓడించి ఇంటికి పంపినా నీలో మార్పు రాలేదా



**అక్టోబర్ 6,ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బీక్షమయ్య గౌడ్ అనే వ్యక్తి కాళేశ్వరం ద్వారా ఆలేరు నియోజక వర్గానికి సాగు నిరూ వస్తున్నాయని ఒక వీడియో మాట్లాడి గ్రూపుల్లో పెట్టడం జరిగింది.అట్టి విషయాన్ని గుండాల మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నాం. అయ్యా! బిక్షమయ్య పామ్ హౌస్ లా పండుకునే కెసిఆర్ ను పగిలి పోయినా కాళేశ్వరాన్ని పొగుడుతున్నవంటే నీ మతి భ్రమించి పిచ్చి కూతలు కూస్తున్నవని ఆలేరు నియోజక వర్గ ప్రజలకు మరియు మా గుండాల మండల ప్రజలకు అర్థమవుతున్నది. నేను కూడా రాజకీయాలలో ఉన్నా అనీ చెప్పుతూ నువ్వు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై మాట్లాతున్నావు వారిపై మాట్లాడే అర్హత నీకు లేదు. రాజకీయాలకు నువ్వు పనికి రావు అని ఆలేరు నియోజక వర్గ ప్రజలు నిన్ను రెండు సార్లు ఓడించి నిన్ను ఇంటికి పంపినా అయినా నీకు బుద్ధి రాలేదు. కాళేశ్వరం లక్ష యాభై వేల కోట్లతో కెసిఆర్ నిర్మిస్తే మూడు సంవత్సరాలకే అది పగిలి పోయినా పగుళ్లు, కుంగిపోయిన పిల్లర్లు,నీ కండ్లకు కనపడుతాలేవా, కాళేశ్వరం నుంచి ఆలేరుకు నీళ్లు వస్తున్నాయనీ అబద్ధపు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావ్ , టీఆర్ఎస్ ప్రభుత్వంలో తపాస్ పల్లి నుండి రాజాపేట మండలానికి నీళ్లు ఇవ్వకుండా హరీష్ రావు సిద్ది పేటకు నీళ్లు తరలించుకపోయినప్పుడు ఆలేరు నియోజక వర్గంలోని మీ టీఆర్ఎస్ నాయకులే హారతులు పట్టినారు. అప్పుడు నువ్వు వేరే దేశంలో ఉన్నావా ? నీ హాయమలో గానీ టీఆర్ఎస్ ప్రభుత్వం హాయమలో గానీ గంధమల్ల చెరువులోనికి నీళ్లు తీసుకొని రావడానికి మీకు ఎందుకు చేతకాలేదు.ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పెద్దలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అపర భగీరథుడులా ప్రభుత్వాన్ని మరియు మంత్రులను ఒప్పించి గంధమల్ల రిజర్వాయర్ నింపి దాని ద్వారా ఆలేరు నియోజక వర్గంలోనీ చెరువులు అన్ని నింపుతూ ఆలేరు బిక్కేరు వాగులో నీళ్ళు వదిలినందున ఆలేరు, మోటకొండూరు, ఆత్మకూరు(ఎం), గుండాల మరియు మోత్కూరు మండలాల రైతులకు నీళ్ళు అందించడం ద్వారా రైతుల కండ్లలలో ఆనందం కనిపిస్తున్నది. టీఆర్ఎస్ ప్రభుత్వంలో దయాకర్ రావుకు భయపడి నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి సాగు నీరు అందించలేక పోయినారు. ఈ రోజు మా ఎమ్మెల్యే చొరవతో ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ కు సాగునీరు తీసుకొని వచ్చి గుండాల మండలంలోని చెరువులు నింపుతున్నారు. నీ స్వంత గ్రామమైన పారుపల్లిలోని భిక్కేరు వాగులోనీ చెక్ డ్యాం వద్ద నీళ్ళు పరవళ్ళు తొక్కుతుక్కుతున్నాయి వస్తా కొండూర్, బండ కొత్తపల్లి వరకు పారుతున్నాయి. రేపు మధ్యాహ్నం 3.00గంటల వరకు నీ స్వంత గ్రామమైన బిక్కేరు వాగులోని చెక్ డ్యాం వద్ద మా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాయకత్వములో పూజలు నిర్వహించడం జరుగుతుంది. నీకు దమ్మూ ధైర్యం ఉంటే నువ్వు అక్కడికి వస్తే నువ్వు మాట్లాడిన మాటలకు రైతులే సమాధానం చెప్పుతారు అని గుండాల మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి పత్రికలవారికీ వీడుదలచేసిన ఒక్క ప్రకటనలో తెలిపారు.

## మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపడమే లక్ష్యం






**అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ సంగెం :** మత్స్యకారుల కుటుంబాలలో వెలుగును నింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండలం ఏల్గూర్ రంగంపేట చెరువులో ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతుందని అన్నారు.ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నదని అన్నారు.దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తుందని అన్నారు.అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు.మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో,కుంటలలో చేపల పెంపకం చేయాలని,పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.చేపల వేట కోసం వెళ్లి మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, తహశీల్దార్ రాజ్ కుమార్,ఎంపీఓ కొమురయ్య,వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు,పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి జనగాం రమేష్, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు,మాజీ సర్పంచులు విలాసాగరం వెంకటేశ్వర్లు, ఇండ్ల రవి, కిషోర్,నాయకులు దండ నరేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### -ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదానం చేసిన చిలువేరు సమ్మి గౌడ్





**అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ/ ప్రతినిధి, కేసముద్రం:** ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు Dr.మురళీనాయక్ దజన్మదిన వేడుకల్లో భాగంగా కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మెల్యే మురళి నాయక్ కు గారికి గజమాల వేసి శాలువాతో సత్కరించి,ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని,వారు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన పదవులను అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మురళి నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలోఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్ గౌడ్, భాను,పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్ . సాయి తదితరులు పాల్గొన్నారు

## హామీలు అమలు కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి




**అక్టోబర్ 6, ప్రజా స్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దాని కోసం గ్రామ స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని గణేష్ నగర్, ప్రకాష్ నగర్, రవీంద్ర నగర్, శాఖల మహా సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దే దింపేందుకు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేషకులకు దోచిపెడుతున్నాడని ఆరోపించారు మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల పట్ల ప్రజల ఆదరణ చూపుతున్నారని ఇటీవల శ్రీలంక ఎన్నికల్లో అది రుజువైందన్నారు. ప్రపంచ మానవాళికి కమ్యూనిస్టు సిద్ధాంతమే మార్గదర్శకమని చెప్పారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని కోరారు. ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలకు సిద్ధం కావాలన్నారు. అంతకుముందు గత మూడు సంవత్సరాలుగా చేసిన ప్రజా ఉద్యమాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. గణేష్ నగర్ లింగయ్య, ప్రకాష్ నగర్ కార్యదర్శి గా నిరంజన్, రవీంద్ర నగర్ కార్యదర్శిగా కోటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, ఆయూబ్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు దేశిరం నాయక్,సాంబ నాయక్, ముడవత్ రాము, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుష చిత్ర పటానికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



**అక్టోబర్ 6,ప్రజా స్వేచ్ఛ /నల్లబెల్లి:** నల్లబెల్లి గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ చీకటి భాస్కర్ కూతురు అనుష ఇటీవల మృతి చెందింది.ఆదివారం తన దశ దిన కర్మ కార్య క్రమానికి బీఆర్ఎస్ మండల నాయకులు హాజరై అనుష చిత్ర పటానికి నివాళు లుర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి,పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్,మాజీ ఎంపిపి కక్కేర్ల శ్రీనువాస్,గౌడ్ సట్ల శ్రీనువాస్ గౌడ్,రెలకుంట మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగం పెల్లి కిరణ్,పాండవుల రాంబాబు,బూర కృష్ణ గౌడ్, గంగరపు అఖిల్ తదితరులు ఉన్నారు.

# బిజినెస్

## త్వరలో పెరగనున్న సిమెంట్ ధరలు!



సిమెంట్ ధరలు భగ్గుమనే అవకాశాలనున్నాయి. గత కొన్ని రోజులుగా నిలకడ స్థాయిలో ఉన్న ధరలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు, నాలుగో త్రైమాసికాల్లో వీటి ధరలు పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయని సెంట్రమ్ నివేదిక వెల్లడించింది. తొలి ఆరు నెలల్లో అత్యధికంగా వర్షాలు కురియడంతో డిమాండ్ భారీగా పడిపోయిందని, రెండో అర్థభాగం నాటికి డిమాండ్ 5 శాతంగా ఉంటుందని, దీంతో కంపెనీలు సిమెంట్ ధరలను పెంచేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ వ్యయాలు ఆలస్యం కావడం, రుతుపవనాల ప్రభావంతో ఈ ఏడాది అత్యధికంగా వర్షాలు కురియడం డిమాండ్‌పై పిడుగు పడినట్లు అయింది. దక్షిణాదితోపాటు ఉత్తర, సెంట్రల్ ప్రాంతాల్లో సిమెంట్‌కు డిమాండ్ లేకపోవడంతో ఏడాది ప్రాతిపదికన డిమాండ్ 20 శాతం వరకు పడిపోయిందని తెలిపింది. ఇదే సమయంలో భవిష్యత్తులో డిమాండ్ ఉంటుందన్న అంచనాతో కంపెనీలు తమ ప్లాంట్ల సామర్థ్యాన్ని భారీగా పెంచుకున్నాయి కూడా

## దసరా అవ్వకుండానే దీపావళి సేల్ ప్రకటించిన యాపిల్..



అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ ముగింపు దశకు చేరుకోవడంతో భారతదేశంలో పండుగ విక్రయాలు జోరందుకున్నాయి . ఇప్పుడు యాపిల్ ఇండియా వెబ్‌సైట్‌తో పాటు ఆఫ్‌లైన్ స్టోర్‌లలో ప్రత్యేక సేల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా దసరా హడావుడి పూర్తి అవ్వకుండానే దీపావళి సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్‌లో యాపిల్ అన్ని ఉత్పత్తులపై నమ్మలేని తగ్గింపులను ప్రకటించింది. ముంబైలోని యాపిల్ బీకేసీ, న్యూఢిల్లీలోని యాపిల్ సాకెట్‌లో అందుబాటులో ఉన్న ఈ సేల్‌లో కస్టమర్‌ల కోసం డిస్కౌంట్‌లతో పలు ఉత్పత్తులను కూడా ఉచితంగా అందిస్తుంది. అయితే ఈ దీపావళి సేల్‌ను పరిమిత–కాల ఆఫర్ కింద ప్రకటించారు. ఐఫోన్ ఫ్లిప్‌కార్ట్‌లో ఈ పండుగ సీజన్‌లో అత్యధికంగా అమ్ముడవుతోంది, అయితే ఆపిల్ కూడా ఆకర్షణీయమైన ఆఫర్‌ను కలిగి ఉంది. ఐఫోన్ 15ని కొనుగోలు చేసే కస్టమర్‌లు బీట్స్ సోలో బడ్స్ ఫెస్టివ్ ఎడిషన్‌ను ఉచితంగా అందుకోవచ్చని ప్రకటించింది. ఇలాంటి ఎన్నో ఆఫర్లు ఈ సేల్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో యాపిల్ కంపెనీ ఇచ్చే తాజా ఆఫర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. అలాగే ఐ ఫోన్ 16 సిరీస్ లాంచ్ అయిన తర్వాత ఐఫోన్ 15 ధర రూ.10,000 తగ్గింది, 128జీబీ వేరియంట్ ప్రారంభ ధర రూ.69,900. అలాగే ఈ ఫోన్ కొనుగోలుపై నో–కాస్ట్ ఈఎంఐ కూడా అందుబాటులో ఉంటుంది. అమెరికన్ ఎక్స్‌ప్రెస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐతో సహా ఎంచుకున్న బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లపై నో కాస్ట్ ఈఎంఐ అందుబాటలో ఉంటుంది. అలాగే మ్యాక్ బుక్ ఎయిర్ ఎం3 కొనుగోలుపై రూ.10,000 తక్షణ తగ్గింపును పొందవచ్చు. యాపిల్ కంపెనీలోని ఉత్పత్తులతో పాటు స్టాండర్డ్ వెర్షన్‌లతో సహా అన్ని ఐఫోన్ 16 సిరీస్ మోడల్‌లపై రూ. 5,000 తగ్గింపు అందిస్తున్నారు. అలాగే ఐ ఫోన్ ఎస్ఈపై రూ.2,000, ఐఫఓన్ 14, ఐఫోన్ 14 ప్లస్‌పై రూ.3,000 తగ్గింపు పొందవచ్చు . అలాగే ఐప్యాడ్ కొనుగోలుదారులు కూడా ప్రత్యేక తగ్గింపులన అందిస్తున్నారు. ఐ ప్యాడ్ ప్రో 11, ఐప్యాడ్ ప్రో 13లపై రూ.6,000 తగ్గింపు,ఐప్యాడ్ ఎయిర్ 11, ఐప్యాడ్ ఎయిర్ 13పై రూ.4,000 తగ్గింపును అందిస్తున్నారు. అలాగే ప్రామాణిక ఐప్యాడ్‌పై రూ.2,500 తగ్గింపు, ఐప్యాడ్ మినీ పై రూ.3,000 తగ్గింపు అందిస్తున్నారు. అలాగే యాపిల్ వాచ్‌లపై కూడా ప్రత్యేక తగ్గింపునలు అందిస్తున్నారు. యాపిల్ వాచ్ అల్ట్రా 2పై రూ.6,000 తగ్గింపు, యాపిల్ వాచ్ సిరీస్ 10పై రూ.4,000 తగ్గింపు, యాపిల్ వాచ్ ఎస్ఈ1పై రూ.2,000 తగ్గింపు అందుబాటులో ఉంది. యాపిల్ ఎయిర్ పాడ్స్‌పై తక్షణ తగ్గింపులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్ పాడ్స్ ప్రోపై రూ.2,000 తగ్గింపు, ఎయిర్ పాడ్స్ 4పై రూ.1,500 తగ్గింపుతో పాటు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో యాపిల్ ఎయిర్ పాడ్స్‌పై రూ.1,500 తగ్గింపు, ఎయిర్ పాడ్స్ మ్యాక్స్ రూ.4,000 తగ్గింపు అందుబాటులో ఉంటుంది.

## సిట్రోన్ అండ్ జీప్ ఇండియా.. ఫెస్టివ్ ఆఫర్లు.. ఇవీ ప్రత్యేకతలు..!



ప్రముఖ కార్ల తయారీ కంపెనీలు సిట్రోన్ , జీప్ దసరా పండుగ సందర్భంగా కస్టమర్లకు స్పెషల్ ఆఫర్లు ప్రకటించాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 31 వరకూ ఫెస్టివ్ క్యాంపెయిన్ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్లలో స్పెషల్ సర్వీసులు, డిస్కౌంట్లు, సేల్స్ తర్వాత సర్వీసులపై ఎక్స్ క్లూజివ్ డిస్కౌంట్లు ఉన్నాయి.సిట్రోన్ ఇండియా ఫ్రీ ఫెస్టివ్ చెకప్స్ ఆఫర్ చేసింది. ఫెస్టివ్ కేర్ కార్నివాల్‌లో భాగంగా కార్ కేర్ ట్రీట్ మెంట్‌పై లేబర్ చార్జీల్లో 15 శాతం రాయితీ, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 50 శాతం, సెలెక్టెడ్ మర్చండైజ్ పై 30 శాతం వరకూ రాయితీ అందిస్తుంది. నాలుగు టైర్ల రీప్లేస్ మెంట్ తోపాటు ప్రతి కొనుగోలుపై రూ.1000 మర్చండైజ్ యాక్సెసరీస్ కూపన్ అందిస్తోంది. జీప్ ఇండియా సైతం ఫెస్టివ్ సీజన్ లో భాగంగా ఫ్రీ ఫెస్టివ్ చెకప్ ఆఫర్లు అందిస్తున్నది. సెలెక్టెడ్ విడి భాగాలు, లేబర్ చార్జీలపై 10 శాతం రాయితీ ఆఫర్ చేసింది. అలాగే కార్ కేర్ ట్రీట్ మెంట్ పై15 శాతం చార్జీలు, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 30 శాతం డిస్కౌంట్, సెలెక్టెడ్ మర్చండైజ్ మీద 50 శాతం రాయితీ ఆఫర్ చేస్తోంది. కొత్త కస్టమర్లు రూ.2000 విలువైన మర్చండైజ్ కూపన్ అందిస్తుంది.


## దంచిన పాండ్యా, సూర్య..
## తొలి టీ20లో భారత్ ఘన విజయం



టెస్టు సిరీస్ విజయోత్సాహాన్ని టీమిండియా టీ20 సిరీస్‌లోనూ కొనసాగించింది. తొలుత బంగ్లాదేశ్‌ను కట్టడి చేసిన భారత్ స్వల్ప లక్ష్యాన్ని 11.5 ఓవర్లలోనే ఛేదించింది. హార్దిక్ పాండ్యా(39 నాటౌట్), సంజూ శాంసన్(29), సూర్యకుమార్ యాదవ్(29)లు బంగ్లాదేశ్ బౌలర్లను ఉతికేస్తూ బండరీల మోత మోగించారు. గ్వాలియర్‌లో 14 ఏండ్ల తర్వాత జరిగిన మ్యాచ్‌లో సూపర్ విక్టరీ కొట్టిన టీమిండియా మూడు టీ20ల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.దాంతో.. భారత స్కోర్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఈ ముగ్గురు ఫటాఫట్ ఆడడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బౌలర్ల విజృంభణతో బంగ్లాను కట్టడి చేసిన భారత్.. చిన్న లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్‌గా వచ్చిన అభిషేక్ శర్మ(16), సంజూ శాంసన్(29)లు తొలి ఓవర్ నుంచే ఉతికేశారు. అయితే.. సంజూతో సమన్వయలోపంతో అభిషేక్ రనౌట్ కావడంతో 25 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (29) తన స్టయిల్లో రెచ్చిపోగా.. మాజీ సారథి హార్దిక్ పాండ్యా(39 నాటౌట్) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు ఒండు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్ అయిన బంగ్లాదేశ్ పొట్టి సిరీస్ తొలి మ్యాచ్‌లో తడబడింది. గ్వాలియర్ స్టేడియంలో భారత బౌలర్ల ధాటికి బంగ్లా టాపార్డర్ కుప్పకూలింది. పేసర్ అర్ష్‌దీప్ సింగ్(3/14), మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి(3/31)లు మూడేసి వికెట్లతో విజృంభించగా బంగ్లా ఆటగాళ్లతో సగం మంది కనీసం రెండంకెల స్కోర్ కూడా చేయలేకపోయారు.10 ఓవర్లలోపే సగం వికెట్లు కోల్పోయిన జట్టును మెహిదీ హసన్ మిరాజ్(35), కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(27)లు ఆదుకున్నారు. దాంతో, బంగ్లాదేశ్ 19.5 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటయ్యింది. ఈ మ్యాచ్‌తో టీ20ల్లో అరంగేట్రం చేసిన మయాంక్ యాదవ్ అరుదైన ఘనత సాధించాడు. తొలి అంతర్జాతీయ మ్యాచ్‌లో మొదటి ఓవర్ మెయిడెన్ వేసిన మూడో భారత బౌలర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. మయాంక్ కంటే ముందు అజిత్ అగార్కర్, అర్ష్‌దీప్ సింగ్‌ల పేరిట ఈ రికార్డు ఉంది.

# స్పోర్ట్స్

## పంత్ బుర్ర అమోఘం.. అతడి వల్లే వరల్డ్ కప్ గెలిచాం



వెస్టిండీస్ గడ్డ మీద టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న క్షణం భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయం. పదిహేడేండ్ల పొట్టి ట్రోఫీ నిరీక్షణకు తెరపడిన రోజును అభిమానులు మర్చిపోలేరు. బార్బడోస్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో ఓటమి అంచున నిలిచిన టీమిండియా అనూహ్యంగా విజయం సాధించింది. అయితే.. వరల్డ్ కప్ ట్రోఫీ సాధించడంలో వికెట్ కీపర్ రిషభ్ పంత్ పాత్ర ఎంతో ఉందని కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. ఇంతకు అతడు ఏం చెప్పాడంటే..?వరల్డ్ కప్ ఆసాంతం దుమ్మురేపిన భారత జట్టు ఫైనల్లో తడబడింది. బార్బడోస్‌లో టీమిండియా నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసక బ్యాటింగ్‌తో భయపెట్టాడు. అక్షర్ పటేల్ వేసిన ఓవర్లో సిక్సర్ల మోతతో జట్టును గెలుపు వాకిట నిలిపాడు. ఆ దశలో పంత్ తన బుర్రకు పదును పెట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు అని రోహిత్ చెప్పాడు. 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో'లో పాల్గొన్న భారత కెప్టెన్ జూన్ 30 బార్బడోస్‌లో పంత్ ఏం చేశాడో వివరించాడిలా. 'ఫైనల్లో ఒక దశలో దక్షిణాఫ్రికా విజయానికి 4 ఓవర్లలో 26 పరుగులు కావాలి. సరిగ్గా అప్పుడే పంత్ తెలివిగా ఆలోచించి ఫిజయోను పిలిపించాడు. అతడితో మోకాలి ప్యాడ్స్ వేయించుకున్నాడు. ఆతర్వాత దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ నెమ్మదించింది. పంత్ తీసుకున్న ఆ బ్రేక్ కారణంగా అప్పటికే జోరుమీదున్న క్లాసెన్, మిల్లర్‌ల ఫోకస్ తగ్గింది. ఆ క్షణం మ్యాచ్‌ను మలుపు తిప్పంది. మా విజయంలో పంత్ వ్యూహం భాగమే' అని రోహిత్ తెలిపాడు.పంత్ బ్రేక్ తీసుకున్న కాసేపటికే హార్దిక్ పాండ్యా ఓవర్లో క్లాసెన్ ఔటయ్యాడు. అనంతరం జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీసి సఫారీలను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఇక.. ఫైనల్ ఓవర్లో డేవిడ్ మిల్లర్ కొట్టిన బంతిని బౌండరీ వద్ద సూర్యకుమార్ యాదవ్ కండ్లు చేదిరే రీతిలో క్యాచ్ అందుకున్నాడు. అంతే.. టీమిండియా రెండో సారి టీ20 వరల్డ్ విజేతగా నిలిచింది.

## ఖరీదైన ద్వీపం కొంటున్న ఫుట్‌బాలర్.. ధర ఎంతంటే..?



క్రికెటర్లు, ఫుట్‌బాల్ ఆటగాళ్లు, సినిమా తారలు ఖరీదైన భవంతులు కొనడం చూశాం. వీదేశాల్లో అయితే కొందరు ఫుట్‌బాల్ ప్లేయర్లు సొంతంగా దీవులను కొనేస్తుంటారు. ప్రకృతి రమణీయత, చుట్టూరా నీ తాజాగా ఈ జాబితాలో బ్రెజిల్ యువకెరటం నెయ్‌మర్ జూనియర్ చేరనున్నాడు. తమదేశంలోని జపావో ఐలాండ్‌ను అతడు భారీ ధరకు సొంతం చేసుకోబోతున్నాడు. అమ్మకందారుడితో రూ.64 కోట్లకు బేరం కుదిరిందని, త్వరలోనే నెయ్‌మర్ ఆ ఐలాండ్‌లో సేదతీరనున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి.ఆట ద్వారా కోట్ల రూపాయలు ఆర్జించిన అతడి పేరిట ఇప్పటికే ఎన్నో ఆస్తులు ఉన్నాయి. ఖరీదైన భవంతులు అతడు కొన్నాడు. ఇక కొత్తగా ద్వీపాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక జపావో ఐలాండ్ విషయానికొస్తే.. 6 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఒక ప్రధాన విల్లా, రెండు మాస్టర్ సూట్‌లు, సముద్రపు అందాల్ని వీక్షించేందుకు వీలుగా రెండు పెద్ద భవంతులు ఉన్నాయి. ఇవేకాకుండా ఒక చిన్నపాటి కొలను, హెలిక్యాప్టర్ దిగేందుకు వీలుగా ఖాళీ స్థలం జపావో ద్వీపం ప్రత్యేకతలు. బ్రెజిల్ జట్టులో కీలక ఆటగాడైన నెయ్‌మర్ పలు క్లబ్స్‌కు ఆడాడు. గతంలో పారిస్ సెయింట్ జర్మనీ కి ప్రాతినిధ్యం వహించిన ఈ ఫార్వర్డ్ ప్లేయర్.. ఇప్పుడు సౌదీ అరేబియాకు చెందిన అల్ హిలాల్ కు ఆడుతున్నాడు. అయితే.. గాయం కారణంగా ఏడాది పాటు జాతీయ జట్టుకు దూరమ్యాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492